

మహబూబ్‌నగర్-వనపర్తి-నాగర్‌కర్నూల్
గద్వాల-నారాయణపేట

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

8 పేజీలు | గురువారం 26 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ.. ?

- 30 ఏళ్లుగా కొనసాగుతున్న కేఎల్ఐ ప్రాజెక్టు పనులు..
- విద్యాసంస్థలు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలం
- మిగతా నియోజకవర్గాలతో పోల్చుకుంటే ఇక్కడ జరిగిన అభివృద్ధి శూన్యం

సీపేజ్‌లో...

వైద్యం వికటించి మూడు నెలల శిశువు మృతి

- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బొమ్మనపల్లిలో ఘటన
- ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యంతోనే శిశువు చనిపోయాడని కు టుంబ సభ్యులు ఆరోపణ
- డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

▸ వివరాలు 8 లో..

పాలమూరు రాజకీయాలు
రసవత్తరం

- హ్యాట్రిక్ సాధించాలన్న లక్ష్యంతో ముందుకు శ్రీనివాస్ గౌడ్
- ఉనికిని కాపాడుకోవాలని అనుకుంటున్నా కాంగ్రెస్
- పట్టణంలో ముస్లింలు కీలకం



అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన పాలమూరు పై అందరి దృష్టిపడింది. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఉత్కంఠ వీడటం లేదు. నోటిఫికేషన్ తేదీ ఖరారై 10 రోజులు దాటిన ఇప్పటికీ కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ అభ్యర్థులు ఖరారు కాలేదు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించిన తర్వాతనే బీజేపీ బీఎస్పీ అభ్యర్థులను ప్రకటించాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో బీసీలు అధిక శాతం ఓటర్లు ఉన్నప్పటికీ గెలుపోటములపై ముస్లింల ఓట్లు తీవ్ర ప్రభావం చూపుతాయి. అధికార బీఆర్ఎస్ మూడోసారి విజయం సాధించాలని రహతహలాడుతుండగా కాంగ్రెస్ ఉనికిని కాపాడుకోవాలని కసరత్తు చేస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి







సీపేజ్ లో

- గడప గడపకు కాంగ్రెస్
- కూచుకుల్లా రాజేష్ రెడ్డి
- ఘనంగా గ్రామస్తులు సన్మానం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలుపై ప్రచారం

ప్రజా చైతన్య యాత్ర



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలం బాజీపూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా. కూచుకుల్లా రాజేష్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం చేయూత గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కూచుకుల్లా రాజేష్ రెడ్డి గ్రామస్తులు శాలువాతో సన్మానించరు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి నాయకులు బాలరాజు దామోదర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మదవులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి
యువకులు చేరిక



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామానికి చెందిన చింతలపల్లి జగదీశ్వరరావు వర్గ యువకులు 20 మంది కొల్లాపూర్ లోని క్యాంప్ కార్యాలయంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో మండల బందు అధ్యక్షులు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో సహదేవ్ యాదవ్, వినోద్, కురుమూర్తి, చందు, మహేష్, జురు మల్లేష్ బాలకృష్ణ తో పాటు 20 మంది యువకులు కండువాలు కప్పుకొని ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు.

లక్ష మెజారిటీతో గెలుస్తా

రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో నుంచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో లక్ష ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం నాడు సర్వమత ప్రార్థనలు చేసిన అనంతరం ప్రచారం చేపట్టారు. మొదట బుధవారం పాలకొండ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వరి ఎంబి చర్చిలో కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ రెవరెండ్ ఎస్ వరప్రసాద్ మంత్రిని ఆశీర్వదించారు. షాసాబ్ దర్గాలో పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్ షా ఖాద్రి ఆధ్వర్యంలో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రిని ఆశీర్వదించి శుభం కలగాలని ఆశీర్వది ంచారు. గత పదేళ్లలో మహబూబ్ నగర్ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ మంత్రి కుటుంబ సమేతంగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. మహిళలు ఎదురొచ్చి హారతులు పట్టి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అధికార బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. పాలకొండ కూడలిలో ప్రచార రథం నుంచి మంత్రి ప్రసంగించారు... ఒకప్పుడు తాగునీటికి కూడా ఇబ్బందులు పడిన మహబూబ్ నగర్ నేడు రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంలో ఒకటని అన్నారు. పేదలకు ఎక్కడైతే కష్టం నష్టం జరుగుతుందో అక్కడ తాను ఉంటానని పేర్కొన్నారు. పాలకొండ ఒకప్పుడు మారుమూల గ్రామం గా ఉండేదని ఇప్పుడు మున్సిపాలిటీ పరిధిలోకి రావడమే కాకుండా సమీపం లోని అతిపెద్ద బైపాస్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వచ్చాయన్నారు. గత పది ఏళ్ల అభివృద్ధికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. మంత్రి వెంట ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మతపెద్దలు ఉన్నారు.

జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీలో సస్పెన్స్ వీడనుందా..?

నిరుత్సాహంలో కార్యకర్తలు

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి ఎవరు అనేది ఖరార్ కాకపోవడంతో జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది ఇప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం తేల్చలేదు. టికెట్టు తనకే దక్కుతుందని ఓ పక్క టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్ రెడ్డి ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టగా.. పార్టీని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్న జనంపల్లి అనిరుద్ రెడ్డి రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా జడ్చర్ల నక్కల బండ నుండి ఫరూక్నగర్ మండలం పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు పార్టీ అధిష్టానం తనకే టికెట్ ఖరారు చేస్తుందని టిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలను పార్టీలో చేర్పించుకుంటున్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ నాకే వస్తుంది అంటూ మరోవైపు గత వారం రోజులుగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తన అనుచరులతో భేటీ అవుతూ.. వారితో సమావేశం అవుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. ఇంతకీ జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఎవరికి దక్కుతుందోనని పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. పార్టీ కార్యకర్తలు టికెట్లు ఎవరికి కన్ఫామ్ అవుతుందో తెలియక అయోమయంలో





కార్యకర్తలు ఉన్నారు ఇప్పటికే జడ్చర్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు టీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించారు.

దళితులపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి





నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామ వరాహగిరిపల్లి శివారులో 79 సర్వేనెంబర్ లో ఆరు దళిత కుటుంబాలు మూడు తరాల నుంచి సాగులో ఉన్నారు.79 సర్వే నెంబర్ తొమ్మిది ఎకరాల భూమి ఉంది.ఇందులో ఈ సంవత్సరం మూడెకరాలలో కంది పంట,ఒక్క ఎకరంలో బెబ్బేరు పంట వేశారు.ఇట్టి భూమిని ఈ నెల 19వ తేదీన అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, వారి అనుచరులతో దాదాపు వందకు పైగా మందితో ఐదు ట్రాక్టర్లు,ఒక జెసిబి తో వచ్చి దళితుల పంట పొలాలని మొత్తం ధ్వంసం చేశారు.పంట పొలంలో ఉన్న గుడిసెను దగ్ధం చేశారని,దళితుల పంట పొలాలను దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని,దళితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. దళితులపై దాడి చేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరంధర్నా ఉద్దేశించి కుల వివక్ష పోరాట సమితి మండలఅధ్యక్షుడు మహేందర్,జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోరు కృష్ణయ్య మాట్లాడుతూ దళితుల పంట పొలాలను ధ్వంసం చేసి వారం రోజులు గడుస్తున్న నిందితులను ఇంతవరకు అరెస్టు చేయలేదు.ఎమ్మార్వో ఆర్డీవో ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం శోచనీయం.ఎమ్మార్వో ఆర్డీవో గ్రామానికి సందర్శించి,దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.మూడు తరాల నుంచి సాగు చేసుకుంటున్న దళితుల భూములను ధ్వంసం చేస్తే అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు వెంటనే సల్కర్ పేట్ గ్రామాన్ని సందర్శించి,పంట నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దళితులపై దాడులు, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతులు చిట్యాల మన్నెయ్య,బందయ్య, పకీరయ్య,జె వెంకటయ్య చిట్యాల బసయ్య, ఏపూరి శ్రీన్నయ్య బసయ్య బాలకృష్ణయ్య మేకల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందని ప్రభుత్వ పథకాలు ?

నవతెలంగాణ- ఉండవల్లి

అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి నోచుకోలేదని రిజర్వేషన్ వచ్చిన పేద ప్రజలు బాగుపడిన దుస్థితి ఉంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం అభివృద్ధి జరుగుతుందని అనుకునే క్షణంలో అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్సీ రిజర్వేషన్ తో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అబ్రహం దళితులకు పేద వర్గాలకు న్యాయం చేసిన దుస్థితి కనపడడం లేదు. అభివద్ధి సంక్షేమము అనే చెప్పడం తప్ప అది పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. అర్హత నుండి కూడా అందని దళిత బంధు. దళితులల్లోనూ దిక్కులేని పరిస్థితుల్లో ఉన్న వాళ్లకు మొదటిసారిగా దళితుబందులో ప్రాముఖ్యత కల్పించాలని ఆదేశాలున్న నిబంధనలను తుంగలో తొక్కి తమకు నచ్చిన వారికి మెచ్చిన వారికి మాత్రమే దళిత బంధు సాయం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర యొక్క ఆశలను నీరు కార్చాడు. పేదలు పేదలు గానే మిగిలారు తప్ప ఎమ్మెల్యే అనుచరులు బంధువులు దళిత బంధుతో బాగుపడ్డారు. రెండో విడత దళిత బంధు సాయం పేదలకు దక్కుతుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి ఉన్నది.

ఇల్లు లేని వరకు అందని గహలక్ష్మి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని వారికి గహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మాణం కోసం మూడు



లక్షల సాయం అందజేస్తుంది. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అర్హత ఉన్నవారికి గహలక్ష్మి అందుతుందా లేదా అనేది ప్రశాత్మకంగా మారింది. అలంపూర్ నియోజకవర్గం లోను ఇల్లు లేని నిరుపేదలు సుమారు 20 వేల మంది నట్లు అంచనాల అధికార ద్వారా వెల్లడైతుంది. నియోజవర్గానికి ప్రభుత్వము 4000 ఇండ్లు మంజూరు మాత్రమే ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో అవి ఏ మూలకు సరిపోవని విమర్శలు ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రంలో బాగుపడతామని ఆశించిన స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్యాయంగా పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేయడం వలన పేదలకు అన్యాయం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

10 సంవత్సర పరిపాలనలో అభివృద్ధి ఏది?

అలంపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని దీపగా చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే అబ్రహం దళిత బంధు పథకం కింద అర్హత ఉన్నవారికి ఇవ్వకుండా సర్పంచులకు ఎంపిటిసి లకు ఎందుకు ఇచ్చావు అని స్థానిక ఎమ్మెల్యే అబ్రహాన్ని ప్రశ్నిస్తున్నారు. దళితులు అభివద్ధి చెందాలని ప్రభుత్వ ఆశయం ఉన్న స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యమూలంగా ఆశయము నీరు గారి పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు చొరవ తీసుకొని దళిత బంధు గహలక్ష్మి పథకం అర్హులకు అందే విధంగా చూడాలని దళితులు కోరుతున్నారు.

వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తా

అలంపూర్ నియోజకవర్గం క్యాతూర్ గ్రామం అయ్యన్న మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం దళిత బంధు కింద 10 లక్షలు కాంగ్రెస్ కార్యకర్తలకు అందజేశారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామంలో సర్పంచ్ అన్యాయంగా అక్రమాలకు పాల్పడుతుంటే ఎమ్మెల్యే సపోర్ట్ చేయడం ఏమిటని వాడు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తీరు మారకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయనకు బుద్ధి చెప్తాం.

స్థానికుడు అయ్యన్న

నేటి నుంచి ఎన్నికల ప్రచారం టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బాలానగర్ మండలం హేమజీపూర్, ప్రచారం ప్రారంభం కానున్నదని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. గాంధీపల్లెం, లింగరం మీదుగా ప్రచారం కొనసాగుతుంది. మండల టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా మండల ముఖ్య నాయకులు , మండల పార్టీ కమిటీ నాయకులు ,సర్పంచులు, ఎంపీటీసీలు , మండలానికి సంబంధించిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ , మహిళా ,కార్మిక ,రైతు , అనుబంధ కమిటీల నాయకులు సింగిల్ విండో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, గ్రామ రైతు విభాగం నాయ కులు, గ్రామ పార్టీ అధ్యక్షులు , గ్రామ పార్టీ అనుబంధ సమితి నాయకులు, మండల యువజన, విద్యార్థి విభాగం కమిటీ నాయకులు, అందరూ తప్పకుండా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

బెల్ట్ షాప్ యజమానులు బైండోవర్



నవతెలంగాణ -బాలానగర్

ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా గ్రామాలలో బెల్ట్ షాపులు మందు మద్యం అమ్మ కూడదని ఎన్నికల అధికారుల ఆదేశాలనుసారం బుధవారం బాలానగర్ పోలీసులు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ముందు 150 మందిని గత రెండు రోజుల నుండి హాజరు పరిచారు. బెల్ట్ షాపులు నడిపినట్లు తెలిస్తే ఐదు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు .ఈ గ్రామంలోనైనా మందు అమ్మిన దొరికిన వారి పైన ఐదు లక్షల రూపాయలు జరిమానా జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు.

కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మకండి



బాలానగర్ : బాలనగర్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాలేశ్వరం ప్రాజెక్టు గురించి నియోజకవర్గ అధ్యక్షుడు లీడర్ శ్రీను తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ గా మార్చినంత ఈజీగా ప్రాజెక్టులు కడుతున్నారు. కమిషన్లకు కక్కుర్తి బడి ఏమాత్రం నాణ్యత లేకుండా చూసుకుని ఓపిక లేకుండా బిఆర్ఎస్ నాయకులు వేవరిస్తున్న తీరు వాళ్ల జేబులు నింపుకోవడానికి తప్ప ప్రజలకు ఉపయోగపడే పని చేస్తలేరన్నారు. తెలంగాణలో ఉన్న ఓ ప్రజలారా ఇకనైనా మేల్కోండి వాళ్ళు ఇచ్చి తగిలాలకు బీరులకు బిర్యానీలు ఆశపడి మళ్లీ మోసపోకండని తెలిపారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు మేలుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జడ్చర్ల ఇంచార్జ్ వి శివ కుమార్ అదేవిధంగా బాలనగర్ మండల నాయకులు చంద్రయ్య సార్ కృష్ణయ్య కొమ్ము శ్రీకాంత్ సురేష్ రాపల్లి శ్రీకాంత్ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను కొట్టి చంపిన భర్త

రేవల్లి : మండలంలోని తలుపునూరు గ్రామంలో భర్త భార్యను కొట్టి చంపిన సంఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తలుపునూరు గ్రామానికి చెందిన వడ్డేమాన్ ఎర్ర బాలయ్య కుమారుడు రాంపేట రాములు భార్య నాగమణి ఇద్దరు తమ సొంత నివాసంలో ఇల్లు మూసుకొని బుధవారం ఉదయం గొడవపడ్డారు. మద్యం మత్తులో ఉన్న రామ్ పేట రాములు భార్య నాగమణిని కర్రతో అతి క్రూరంగా కొట్టి చంపి వేశాడు. అనంతరం ఇల్లు తెరవకుండా ఇంట్లో అలాగే కూర్చున్నాడు .సాయంత్రం తన కూతురు స్వప్న హైదరాబాదు నుంచి ఇంటికి వచ్చి ఇల్లు తెరవమని తలుపులను కొట్టగా కాసేపటికి రాములు తలుపు తీశాడు. అప్పటికే చచ్చిపడి ఉన్న తల్లి శవాన్ని చూసిన స్వప్న ఇంటి చుట్టుపక్కల గల గ్రామస్తులకు తెలిపింది. గ్రామస్తులంతా వచ్చి చూసి మండల పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు అక్కడికి వచ్చి రాముల్ని అదుపులోకి తీసుకున్నారు. నాగమణి మృతదేహాన్ని వనపర్తి జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకై తరలించారు ఎస్సై శివకుమార్ ను వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం నిజమేనని ఇంకా కేసు నమోదు కాలేదని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రాములు నాగమణి దంపతులకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు కుమారుడు ఉన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

• కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గట్టు మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానించారు. జగన్,నరసింహులు,సంజీవ్, అంజి, రమేష్, కేశవన్న , రాము , వీరేష్, రాము , వీరేష్ రాముడు, నల్లారెడ్డి , సుదర్శన్, శివ , వాకిట నరసింహులు , సూరి, వడ్డే శ్రీకాంత్ , చిన్న తిమ్మప్ప ,నక్క తిమ్మప్ప, సాలేము , చిన్న నరసింహులు , తెలుగు కృష్ణ, భీమన్న, శాలం, బెల్ల నర్సింహులు, చిలుక నర్సింహులులతో పాటు దాదాపు 50 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు. గట్టు మండలంలోని తుమ్మల చెరువు గ్రామానికి చెందినబీజేపీ కాంగ్రెస్ పార్టీ నాయకులను శివరాజు ఉమాపతి వడ్డే నవీన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన నచ్చి అభివృద్ధిలో భాగస్వామిని కావాలని బంగారు తెలంగాణ నిర్మాణంలో మేము సైతం భాగస్వాములవుతామని కురువ ఎల్లప్ప, తిమ్మప్ప, నవీన్ , వడ్డే బుడ్డన్న ,పరుశరాముడు, ఉమీర్ గూల్ , రామకృష్ణ రాఘవేంద్ర వడ్డె రాజు పల్లెన్న వడ్డే గోవిందు స్వామి ఆంజనేయులు కురువ చంద్రన్న కురవ పరుశు రాముడు,గురుస్వామి రమేష్ సవారన్న బోయ కురవ రాముడు బీఆర్ఎస్ పార్టీలోకి 30 మందికి పైగా ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు బజారి, వెంకటేష్, యూత్ మండల అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన ఎంపీ టీసీ యశోధమ్మ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్వాయి కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాల్వాయి కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ ద్వాల నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని, అదేవిధంగా ఎమ్మెల్యేని మరోసారి అసెంబ్లీకి పంపేందుకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల బీఆర్ఎస్ యం గ్ డైనమిక్ లీడర్ పెద్దపల్లి అజయ్, పాల్వాయి రంజిత్ ,ఉప సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్వాయి భరత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.







బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

• ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సి పాలిటీ పరిధిలోని 14వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరపున స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుభాష్ రోడ్ ,కుమ్మరి వాడలలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, మహిళలు స్వాతి రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి స్వాతి రెడ్డి మాట్లాడుతూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా ఎస్.రాజేందర్ రెడ్డిని గెలిపించాలని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగు తాయని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ ప్రభు త్వానికి నిదర్శనమని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృ త్వం లో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర సమానత్వం,సమ్మిళిత తత్వం ఆత్మ గౌరవాన్ని జీవనం అనే ప్రతామిక విలువలె పునాధిగా తెలంగాణ పునర్నిర్మాణం జరుగుతుందని అన్నారు. సంపద పెంచలే -ప్రజలకు పంచలే అనే నినాదంతో సంక్షేమ పథకాలు అభివృద్ధి కి సమాన ప్రాధన్యత ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు.

ఓటర్ ఐడీ ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్



ఊట్కూర్ : అర్హులైన వారు ఓటర్ ఐడీ ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పంచ్ మజీద్ సమీపంలో జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఉచిత ఓటర్ ఐడీ రిజిస్ట్రేషన్‌ను సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఓటర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు ఉచిత ఓటర్ ఐడీ రిజిస్ట్రేషన్లు వినిగించుకోవాలని సూచించారు. జమాతి ఇస్లామిక్ హింద్ మండల అధ్యక్షులు గడ్డ మన్సూర్ , కో ఆప్షన్ మెంబర్ సబ్బునాఫీర్‌ఖాన్, ఇంతియాజ్,హోటల్ ఖలిక్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడీ.. లిక్కర్ సీజ్



కోస్గి : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలలోని బెల్టు షాపులపై దాడులు చేసి లిక్కర్ను సీజ్ చేసినట్లు ఎస్సైలు శ్రీనివాసులు, నరేష్ పేర్కొన్నారు. మండలంలోని హకీంపేట గ్రామంలోని అంజిలయ్య కిరణం షాప్‌పై దాడులు నిర్వహించి 48.045 లిటర్ల లిక్కర్ వాటి విలువ దాదాపు రూ.17,978/-లు ఉంటుందని తెలిపారు. వాటిని సీజ్ చేసి కిరాణా షాపు యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామస్తులపై కేసులు ఎత్తివేయాలి

ఊట్కూర్ : చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ మూసివేయాలని శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న గ్రామస్తులపై పోలీసుల లాఠీచార్జ్‌ను జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు . ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి గ్రామస్తులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. ఇథనాల్ కంపెనీకి నీళ్లు ఇవ్వడంతో రైతులకు సాగునీరందక నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయడంతో మూగ జీవులు,మానవాళికి ప్రమాదం పొంచిఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేయాలి

•అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల నోడల్ అధికా రులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎక్స్పెండీచర్ టీం ఎప్పటికప్పుడు అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలపాలన్నారు. ఎంసీ ఎం సీ కమిటీ పత్రికలలో, ఛా నల్లో వచ్చిన పే న్యూస్, యాడ్స్ సమాచారం పంపాలన్నారు. అలాగే ఎస్ ఎస్‌టీ, ఎఫ్ ఎస్ టీ, బీ ఎస్ టీ, సీ విజిల్ నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు.. పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. సీ విజిల్‌లో జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆధారాలతో పరిశీలి ంచాలని సి విజిల్ అధికారిని ఆదేశి ంచారు. జిల్లాకు ఎన్నికల పరిశీలకులు వచ్చిన సమయంలో వారికి పూర్తిస్థాయిలో వివరించేలా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో వీర భద్రప్ప, ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం, ఎక్స్పెండీచర్ టీం అధికారి విజయ భాస్కర్, నారాయణ, ప్రియాంక, డీపీఆర్ ఓ చెన్నమ్మ, సీ సెక్షన్ అధి కారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



రైలు ఢీకొని.. యువకుడికి తీవ్ర గాయాలు

ఊట్కూర్ : రైలు ఢీకొని.. యువకుడి చేయి విరిగిపోయిన ఘటన మక్తల్ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి.. మక్తల్ మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ రెడ్డి రోజు మాదిరిగానే వాకింగ్‌కి మక్తల్ రైల్వే స్టేషన్ దగ్గర రైల్వే ట్రాక్ పై నడుస్తున్నాడు.. అదే సమయంలో వచ్చిన గుడ్ ట్రైలు ఆ యువకుడికి ఢీకొట్టడంతో ఎడమ చేయి అక్కడికక్కడే తెగిపోవడంతో తీవ్ర రక్త స్రారం కావటంతో అక్కడున్న స్థానికులు ఆ యువకుడిని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం ఇంకా పూర్తి సమాచారం తెలియల్సి ఉంది.

వాహనాల తనిఖీ.. నగదు , మద్యం పట్టివేత



క్రిష్ణ : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర సరిహద్దులో ఉన్న కృష్ణా మండలంలోని చెక్పోస్ట్ వద్ద బుధవారం ఎక్సైజ్ , ఎస్ఎస్బీ టీం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహి స్తుండగా రాయచూర్ కి చెందిన గంగాధర్ రూ.4 లక్షల 16 వేల 5వందల నగదును రాష్ట్రంలోకి వస్తుండగా పోలీసులు తనిఖీ చేసి పట్టు కున్నారు. ఈ నగదుకు ఎలాంటి ఆధారలు లేకపోవడంతో సిజ్ చేసినట్లు కృష్ణ ఏఎస్ఐ సురేందర్ తెలిపారు. గోవా నుంచి రాష్ట్రంలోకి తరలిస్తున్న 7 బాటిళ్ల మద్యంను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సతీష్ తెలిపారు. మద్యం విలువ దాదాపుగా రూ.5000లు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ని కలిసిన నాయకులు



మదనాపురం : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ డాక్టర్ ఆంజనేయులు గౌడ్‌ను ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు వడ్డే రాములు అధ్వర్యంలో నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మదనాపురంలోని మార్కెట్ యార్డులో నాయకులతో పలు అంశాలపై ముచ్చటించారు. క్రీడా ప్రాంగణాలు, స్పోర్ట్స్ కిట్లు వంటి వాటిపై వివరించి ఆటల్లో యువతను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, నాయకులు టికే కృష్ణ, శివరాములు, సాయిలు యాదవ్ తదితరులు ఉన్నారు.

దుర్గామాత విగ్రహ నిమజ్జనం

ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామంలో బుధవారం శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని త్రిశక్తి పీఠాధిపతి ఆదిత్య పరాజశ్రీ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకొని కృష్ణా నది పసుపుల ఘాట్‌కు నిమజ్జనానికి తరలించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు కోలాటాలు దాండియా నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు.



నవతెలంగాణ

కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ.. ?

- 30 ఏళ్లుగా కొనసాగుతున్న కేఎల్ఐ ప్రాజెక్టు పనులు..
- విద్యాసంస్థలు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలం
- మిగతా నియోజకవర్గాలతో పోల్చుకుంటే ఇక్కడ జరిగిన అభివృద్ధి శూన్యం

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికై ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఐదేళ్లకు ఒకసారి ప్రజాప్రతినిధులు మారుతున్నప్పటికీ పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు.

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

రాజధాని నగరం హైదరాబాదుకు కూత వేటు దూరంలో ఉన్న కల్వకుర్తి ప్రాంతం. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధుల చేతకానితనం వల్ల అభివృద్ధిలో ముందుకు పోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి నుంచి గెలుపొందిన అనేకమంది నాయకులు దేశ రాజకీయాలలో చక్రం తిప్పినప్పటికీ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్ని సామెతను మన నాయకులు మరవడం వల్లే ఈ ప్రాంతానికి ఈ దుస్థితి పట్టిందన్న అభిప్రాయం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు కావలసినప్పటికీ కల్వకుర్తి నియోజకవర్గంలో పాలకులు తీవ్ర వివక్ష చూపుతున్నారు. పక్కనే ఉన్న పలు నియోజకవర్గాలకు నిధుల వరద పాలిస్తున్న సీఎం కేసీఆర్ కల్వకుర్తి విషయంలో మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి అధ్వానం

కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలలో మారుమూల గ్రామాలకు వెళ్లే రోడ్ల దుస్థితి అధ్వారంగా మారింది. వెల్దండ మండల కేంద్రం నుంచి చెదురుపల్లి, బైరాపూర్, అజిలాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రోడ్ల మరమ్మత్తు పేరుతో రోడ్డుపై కంకర వేసి చేతులు దులుపుకున్నారు. రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న ధ్యాస మన ప్రజా ప్రతినిధులకు లేకపోవడం పై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బైరాపూర్ గ్రామంలో ఏడాది క్రితం కంకర బోసి వదిలేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఇదే పరిస్థితి ఎలా ఉంది. హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి పరిస్థితి మరింత దుర్భరంగా మారింది. మూడు లైన్ల రహదారి ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగి అనేక మంది చనిపోతున్నారు. ఈ రోడ్డుపై వాహనాల రద్దీ అధికమైనప్పటికీ నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కల్వకుర్తి పట్టణ సమీపంలోని కొట్ర గేటు నుంచి కల్వకుర్తి పట్టణానికి వచ్చే రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఆ రోడ్డు అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతిని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలున్నాయి.





30 ఏళ్లుగా కొనసాగుతున్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు

కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు నేటికీ నత్తనడకన కొనసాగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నందమూరి ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి అనేక ప్రభుత్వాలు వస్తున్నాయి కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదు. చంద్రబాబు నాయుడు హయంలో ఎత్తిపోతల పథకం సర్వే పనులకు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసినప్పటికీ 2004లో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎత్తిపోతల పథకం పనులు మరింత వేగవంతం అయ్యాయి. ఆ తర్వాత పనుల వేగం తగ్గింది. 2014లో బీఆర్ఎస్‌లో చేరిన కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికైన అనంతరం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావుపై ఒత్తిడి తెచ్చి ప్రధాన కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.అదేవిధంగా మిడ్జిల్ మండలంలోని రాణి పేట సమీపంలో ఉన్న ఆక్వాడేట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి సొంత నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయడం వల్ల ప్రధాన కాలువకు కష్ణా జలాలు వచ్చాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. కనీసం డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ పూర్తి చేయాలన్న ధ్యాస మన ప్రజా ప్రతినిధులకు లేకపోవడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

-విద్యాసంస్థలు తీసుకురావడంలో ప్రజాప్రతినిధులు విఫలం

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు దాదాపు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కల్వకుర్తి ప్రాంతానికి విద్యాసంస్థలు తీసుకురావడంలో స్థానిక ప్రజాప్రతిని పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో అనేక నియోజకవర్గాలకు ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలో మంజూరైనప్పటికీ కల్వకుర్తిలో మాత్రం ఇప్పటికీ ఏ ఒక్క కళాశాల మంజూరు కాలేదు. మన ప్రజాప్రతినిల చేతగానితనం వల్లే ఈ పరిస్థితి నెలకొంది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉండేది. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టడం తప్ప ప్రజల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.



-వంద పడకల ఆసుపత్రికి ఎన్నికల ముందు శంకుస్థాపన

ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే అనేక నియోజకవర్గాలలో 100 పడకల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేయించి రోగులకు ఆ భవనాలలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 100 పడకల ఆసుపత్రి విషయంలో గత ఐదు సంవత్సరాలుగా అదిగో వచ్చే ఇదిగో వచ్చే అంటూ కాలయాపన చేశారు. తీరా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేత శంకుస్థాపన చేయించారు. మన ఎమ్మెల్యే గారి పనితీరు ఈ విధంగా ఉందని నియోజకవర్గ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధి గురించి కొంతమంది ఎమ్మెల్యేలు ఎలాంటి కృషి చేయలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



కొల్లాపూర్‌లో గెలుపెవరిదీ ?

- సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం అనుచరులు
- జూపల్లి,బీరంకు ప్రధాన పోటీ
- రాజకీయ విశ్లేషకులు అంచనా....!

నెల 8న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి విధితమే. అదేవిధంగా అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి బీరంకు బీఫారం. జూపల్లి కి కాంగ్రెస్ టికెట్ ప్రకటించడం అందరికీ తెలిసిన విషయమే. ఇదిలా ఉండగా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే బీరం అనుచరులు, ముఖ్య కార్యకర్తలు, రెండవ స్థాయి లీడర్లు సైతం మాజీ మంత్రి జూపల్లి వైపు వెళ్లాలని యోచనలో ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా...! వేస్తున్నారు.







నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

ఎమ్మెల్యే బీరం నియోజకవర్గ అభివద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు కానీ ఎమ్మెల్యే బీరం పార్టీ మారడం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అందరికీ తెలిసిన విషయమే. గత ఎన్నికలలో మొదటి నుంచి ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేసిన అనుచరులను, ముఖ్య కార్యకర్తలను, రెండో స్థాయి లీడర్లను పట్టించుకోకుండా పథకాల కోసం పార్టీ మారిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది. ఆ విషయంలో బీరం అనుచరులు అసంతప్తితో ఉన్నారని తెలుస్తోంది. అదేవిధంగా ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలు ఆశించినంత అభివద్ధి ఎమ్మెల్యే భీరం చేయలేదని ప్రజల మధ్య చర్చ జరుగుతుంది. అదేవిధంగా గతంలో జూపల్లి హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, వివిధ గ్రామాల రాకపోకల బ్రిడ్జిలు వాటిలో కొన్ని ఉదాహరణకు మారేడు మాన్ దీన్నే బ్రిడ్జి, ఉడుగుల వాగు బ్రిడ్జి, పెంట్లవెల్లి ఎంగంపల్లి బ్రిడ్జి, కొల్లాపూర్‌కి పీజీ కాలేజీ,50 పడకల ఆస్పత్రి కూడా జూపల్లి శాంక్షన్ చేయించినవే అని నియోజకవర్గ ప్రజలు అన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు గాని జూపల్లి హయంలోనే జరిగాయని ప్రజలనుకుంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఇటీవల జరిగిన వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల కావడం అదేవిధంగా లీకేజీల పరంపర, పరీక్షల రద్దు మరియు గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య ఇవన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కలిసి రావనే చెప్పాలి.

అదేవిధంగా ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో అధికార పార్టీ లీడర్ల ఆగడాలకు, ఇసుక దందాలకు, భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని సాధారణ ప్రజలు వాపోతున్నారు.ఎమ్మెల్యే బీరం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని జూపల్లి అనుచర వర్గాన్ని కేసులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని జూపల్లి వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఇది కూడా బీరానికి కలిసి రాదనే చెప్పొచ్చు. ఈ మధ్యకాలంలో కార్యకర్తల కోసం పోలీస్ వాళ్లతో మాట్లాడితే విధులకు ఆటంకం కలిగిస్తున్నారనె నెపంతో జూపల్లి పై కేసు నమోదు అయినట్లు తెలుస్తుంది. పై విషయాలను దష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే ఏది ఏమైనా జూపల్లి కి సింపతి పెరిగిందని చెప్పవచ్చు. అదేవిధంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బందు, డబల్ బెడ్ రూమ్ ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తుంది. ఈ అంశాలు కూడా జూపల్లికి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఏదేమైనా నియోజకవర్గంలో జూపల్లికి అనుకూల పవనాలు వీస్తున్నాయని చెప్పకనే చెప్పొచ్చు.

పాలమూరు రాజకీయాలు రసవత్తరం

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో అందరి దృష్టి మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం వైపు సాధిస్తున్నారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ నియోజకవర్గం నుంచి మరోసారి పోటీ చేసే అవకాశం తిరిగి ఆయనకే లభించింది. ఎలాగైనా మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న లక్ష్యంతో మంత్రి ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతోనే కాకుండా పలు ప్రైవేట్ కార్యక్రమాలలోనూ పాల్గొంటూ నియోజకవర్గంపై మరింత పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్షాలకు అవకాశాలు లేకుండా శ్రీనివాస్ గౌడ్ ప్రచారాలతో ముందుకు సాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రిని ఢీకొట్టే ప్రత్యర్థులు ఎవరన్న అంశంపై జోరుగా ప్రచారం సాగుతోంది. బిజేపీ, కాంగ్రెస్ పార్టీలో నుంచి ఎవరు రంగంలో ఉండబోతున్నారన్న అంశంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఇక, టీడీపీ నుండి మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ పేరును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఖరారు చేసిన బిజెపితో ఆలయన్స్ ఉంటే అభ్యర్థుల పేర్లు తారుమారయ్యే అవకాశాలున్నాయి.

కాంగ్రెస్ నుండి బరిలో యెన్నం

మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాలమూరు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నీలువనున్నారు. గతంలో బిజెపి నుండి ఎమ్మెల్యేగా రెండు సంవత్సరాలు పనిచేశారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నిజాయితీగా పనిచేసిన వ్యక్తిగా మంచి పేరుంది. మృదుస్వభావి అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా ఆయనకు ప్రజలకు దగ్గరగా ఉన్నారు. కాంగ్రెస్ నుండి మొదటి నుండి పనిచేసిన సంజీవ్ ముదిరాజ్ ఎన్ పీ వెంకటేష్ డిసిసి అధ్యక్షులు ఊబేదుల్లా కోత్వాల్ సైతం పోటీపడ్డారు. అనేక సర్వేలు ప్రజాభిప్రాయం మేరకు మంత్రిని ఢీకొట్టగలిగే వ్యక్తి ఎం ఎం శ్రీనివాస్ రెడ్డి అని అతనికి అవకాశం కల్పించారు.

డీకే అరుణ జితేందర్ రెడ్డి బరిలో

భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి పోటీలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎంపీలు, మాజీ ఎంపీలు ,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పోటీలో ఉండాలని అధిష్టానం ఆదేశించిన నేపథ్యంలో జితేందర్ రెడ్డి పోటీలో ఉంటారని ప్రచారం జరుగుతోంది. అందుకు అనుకూలంగానే ఆయన పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వచ్చే ఎన్నికలలో తనతో పాటు మిథున్ రెడీ కి షాద్‌నగర్ పోటీ చేసే అవకాశం ఇవ్వాలని జితేందర్ రెడ్డి అధిష్టానానికి ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. రెండు టికెట్లు కాకుండా ఒకటి మాత్రమే ఖరారు చేస్తే తనకు కాకుండా టికెట్ తన కుమారుడికి ఇవ్వాలి అని జితేందర్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు.

కీలంకం కానున్న వామపక్షాలు

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో వామపక్షాల ఓట్లు కీలకం కానున్నాయి. వీరికి అనేక రంగాలకు చెందిన ప్రజల ఆమోదం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారం చేయడానికి వీరిని మించిన నాయకుడు లేరనే నమ్మకం ప్రజలలో ప్రగాఢంగా ఉంది. ఆశాలు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు రైతులు ఉపాధ్యాయులు ఉద్యోగుల వారి సమస్యల పరిష్కారం కోసం వీరు చేయని ఉద్యమాలు లేవు. రాబోయే ఎన్నికలలో వీరి ఓట్లు కీలకం కానున్నాయి.

వ్యక్తి మృతి కేసు నమోదు

నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కటికల బీచుపల్లి 32 బైక్ ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. బీచుపల్లి భార్య కటికల కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బీచుపల్లి 24వ తేదీ జనంపల్లి రహదారిలో ఉన్న వారి వ్యవసాయ కులానికి వెళ్లి వస్తుండగా చెట్టుకు బైకు ఢీకొని వ్యవసాయ పొలంలో బలమైన గాయలవడంతో అక్కడికక్కడే చనిపోయి నట్లు సైజు తెలిపారు. మృతదేహాన్ని చూసిన వారి కుటుంబ సభ్యులు భార్యకు సమాచారాన్ని ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేసీఆర్ సభకు భారీ జన సమీకరణ

నవతెలంగాణ- పెబ్బేరు

గురువారం వనపర్తి లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు టిఆర్ఎస్ నాయకులు భారీ జన సమీకరణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి వనపర్తి అసెంబ్లీ టికెట్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు మంత్రి ఆదేశాల మేరకు పెబ్బేరు మండలం నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసేందుకు ప్రజాప్రతినిధులు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. పురపాలక కేంద్రంలోని అన్ని వార్డుల వారిగా ప్రజల వద్దకు వెళ్లి సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు అన్ని గ్రామాలలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి ఇన్చార్జిగా అందరిని సమన్వయం చేస్తూ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు మండల ప్రజా ప్రతినిధులతో పాటు పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

లక్ష కోట్ల స్కాం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం

- బీఎస్పీ జడ్చర్ల ఇన్చార్జి శివకుమార్

నవతెలంగాణ - ఊరుకొండ

ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. 3సంవత్సరాల్లోనే పంప్ హౌస్ లు మునిగి పోయాయని బీఎస్పీ జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జ్ శివకుమార్ మండిపడ్డారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ఫలాలు అందకుండానే నేడు మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిందని దుయ్యబట్టారు. బిఎస్పి ఎప్పటినుంచో లిఫ్ట్ ఇరిగేషన్ స్కాం మీద విచారణ చేయాలని డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకలి తీర్చాల్సిన నీరు.. నేడు గంగ పాలవుతున్నదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేయాలని, వారి ఆస్తులను తెలంగాణ ప్రజలకు అంకితం చేయాలని బీఎస్పీ జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జ్ శివకుమార్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు లీడర్ శీను, ఊర్కొండ మండల అధ్యక్షుడు చరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల కార్యదర్శి ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రూ. 96 నగదు పట్టివేత

వీపనగండ్ల : మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామ శివారులో సంగినేనిపల్లి వీపనగండ్ల రోడ్డులో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సందర్భంగా రూ. 96 వేల రూపాయలు నగదు పట్టుకున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ రవి పేర్కొన్నారు. సంగినేనిపల్లి నుండి వీపనగండ్ల వైపు వెళుతున్న ఏపీ 29 ఆర్ 7719 నెంబర్ గల ఇండికా కారును అనుమానంపై ఆపి తనిఖీ చేయగా అందులో ప్రయాణిస్తున్న వీపనగండ్ల గ్రామానికి చెందిన అల్లే కుర్మయ్య, తండ్రి గంగయ్య. రూ. 96 వేల రూపాయలు ఉన్నయి. తగిన ఆధారాలు చూపక పోవడం డబ్బులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంగిస్తూ తగ్గిన పత్రాలు లేకుండా 50 వేలకు మించి పైసలను రవాణా నియమాలికి విరుద్ధం కావున వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని నగదు తో పాటు ఎస్సై రవి ప్రకాష్ కు అప్పగించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధి ఆల వల్లనే సాధ్యం : జెడ్పీటీసీ

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ ప్రజల సంక్షేమ. అభివృద్ధి జరగాలంటే కేవలం ఆల వెంకటేశ్వర్ రెడ్డికే సాధ్యమని జడ్పిటీసి కృష్ణయ్య యాదవ్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని గోవిందహల్లి,దంతనూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత ప్రభుత్వాలలో గ్రామాలభివృద్ధిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు.మళ్ళీ ఆయనను అత్యదిక మెజారిటితో గెలిపించి పూర్తి స్థాయి అభివృద్ధి చేసుకుందామని వెల్లడించారు.అనంతరం బిఆర్ఎస్ చేపట్టబోయే పథకాలను వివరించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి యాదమ్మ,పార్టీ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, మండల కో ఆర్డినేటర్ హనుమాన్ రావ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సర్పంచులు శ్రీనివాసులు,శ్రావణి,ఎంపిటిసి కురుమన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : సంపత్ కుమార్

ఇటిక్యాల : అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీచుపల్లి పుణ్యక్షేత్రంలో శ్రీ అంజనేయస్వామి దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాఎర్రవలి చౌరస్తా, కొండేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యస్ ఏ సంపత్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారానికి



గ్రామాల ప్రజలు, మహిళలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇంటి స్థలం ఉన్నవారికి నిర్మించుకునేందుకు 5 లక్షల, ప్రతి రైతుకు ఎకరానికి 7500 చొప్పున రెండు విడతలుగా రైతు బంధు పథకం కింద 15000 రూపాయలు, ప్రతి మహిళకు 2500 చొప్పున ప్రతినెల చెల్లిస్తుందన్నారు. అనంతరం కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండవకప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జోగుల రవి, ఇటిక్యాల మండలం అధ్యక్షులు రుక్మానందారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్, రాజ్ కుమార్, నాయకులు షేక్ పల్లి యువరాజ్, సిరాజ్, కొండేరు వెంకటేష్, పాల్గొన్నారు.

గల్లంతయిన విద్యార్థి మృతదేహం లభ్యం

ఆత్మకూరు : ఆత్మకూరు సమీపంలో జూరాల ఎడమ కాలువ లో మంగళవారం ప్రమాదవశాత్తు అమరచింత పట్టణానికి చెందిన జాఫర్ (20) సంవత్సరాలు కాలువలో ప్రమాదవశాత్తు పడి పోయిన సంగతి తెలిసినదే. అయితే మంగళవారం సాయంత్రం వరకు మృతదేహం లభించలేదు. తిరిగి బుధవారం ఉదయం కాలువ నీటిని తగ్గించి పోలీసులు మరియు ఆత్మకూరు, అమరచింత, గోపన్ పేట, గజ ఈతగాళ్లు, జాలర్లు, నీటిలో గాలింపు చర్యలు చేపట్టగా ,రామన్ పాడ్ బ్యాక్ వాటర్ కెనాల్ దగ్గర మృతదేహం తెలియాడుతుండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

యువత క్రీడలలో రాణించాలి : ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం సంపాదించి క్రీడల్లో రాణించాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు, దసరా పండుగ సందర్భంగా మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్స్ కు ఆర్థిక సహాయసహకారాలు పిపి సూర్య ప్రతాప్‌గౌడ్ అందిచారని గ్రామ ఉప సర్పంచ్ మల్లేష్ తెలిపారు. బుధవారం బహుమతుల కార్యక్రమానికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి జట్టుకు 3116, రెండో బహుమతి గెలుపొందిన జట్టుకు 2116, మూడో బహుమతికి పొందిన జట్టుకు 1116 రూపాయలను అదేవిధంగా పోటీలలో పాల్గొన్న ప్రతి జట్టుకు 500 రూపాయలను ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రవికుమార్, ఉమ్మడి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డిగోపుల పర్వతాలు, గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, గ్రామ పెద్దలు కొత్త రవీందర్ రెడ్డి,బొల్లె ఈశ్వరయ్య, సుదర్శన్ రెడ్డి,కృష్ణా రెడ్డి, మల్లా రెడ్డి,పసుపుల పెద్ద కుర్మయ్య,మొట్టే శేఖర్, వార్డ్ మెంబెర్ మొట్టే కుర్మయ్య, చింతకుంట ఆనంద్, సభా అధ్యక్షులు చింతకుంట శ్రీశైలం, ముచ్చపోతు శంకర్,.జనార్దన్, వంగూరి స్వామి,జట్టులయొక్క కెప్టెన్ల,జట్ల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జొన్నలబోగుడ ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు

మండల పరిధిలోనిజొన్నలబోగుడ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా మరియు కీ.శే. రుడావత్ దూల్య నాయక్ గారి స్మారకార్థం సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో హర్షన్న యువసేన నాయకులు రవి నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనట్లు రవి నాయక్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో వివిధ గ్రామాల నుంచి యువకులు పెద్ద ఎత్తున పాల్గొ నట్లు ఆయన తెలిపారు. బుధ వారం క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు మరియు యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



ఉప్పునుంతల : మండలంలోని కొరటికల్ గ్రామంలో బుధవారం స్థానిక నేత అచ్చంపేట అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా గ్యారెంటీ కార్డ్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రేపు అధికారంలోకి వచ్చిన తరువాత చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహ రెడ్డి, జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, ఎంపిటిసి రఘుపతి రెడ్డి, బీసీసెల్ తిరుపతయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, రమేష్, కాంగ్రెస్ నాయకులు ప్రహలదు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలో ఫుడ్ కమిషన్ చైర్మన్



వెల్దండ : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయం నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం దుర్గామాత ఆలయంలో, పెద్దమ్మ దేవాలయం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, గోపాల్ నాయక్, యాదయ్య, మల్లేష్ యాదవ్, శ్రీను యాదవ్, రాఘవేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఎవరూ పార్టీ మారలేదు



వంగూరు : మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎవరూ పార్టీ మారలేదని అచ్చంపేట అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో తమ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేయకూడదని హెచ్చరించారు. బీజేపీకి చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్‌లో చేరితే, కుట్రపూరితంగా కాంగ్రెస్ నాయకులు 30మంది చేరారనడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు నాగరాజు, మొగులయ్య, శంకర్, జనార్దన్, ఖయ్యూం, చంద్రశేఖర్ ఉన్నారు.

అధికార పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దు

- ఆరు గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు
- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని వారి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట, వెంకటాపూర్ గ్రామాలలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎల్లికట్ట సర్పంచ్..

కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీకి దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఇప్పటికే నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి అధికార పార్టీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన సర్పంచ్ రాకేష్ కుమార్ అనుచరులతో కలిసి బుధవారం కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరుతున్న నాయకులకు కసిరెడ్డి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు.

పదేళ్ల అభివృద్ధి వివరిస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

నేటి నుంచి పుల్జాల గ్రామంలో రెండో విడత యాత్ర ప్రారంభించి పదేళ్ల అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల అభివృద్ధి వివరిస్తాం. అభివృద్ధి పనులకు జీఓలు వచ్చాయి. ఎన్నికల కోడ్‌తో ఆగింది. కర్నాటకలో కాంగ్రెస్ హయాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కర్నాటక సీఎం నిజాయితీగా స్పష్టం చెప్పారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకుల ఆరాటం బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లింది. బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగింది. సోనియమ్మ పేరు చెప్తే ప్రజలు నమ్మరు. సోనియమ్మ సీఎం కాదుకదా కాంగ్రెస్ మాటలు ఉత్తుత్తి మాటలు సబ్బండ వర్గాలకు న్యాయం చేసింది. నాకు ప్రధాన పోటీదారు నాగం జనార్దన్ రెడ్డి తండ్రి ఓపార్టీ, కొడుకు పార్టీ కాంగ్రెస్ గెలవాలంటే నాగంకు టికెట్ ఇవ్వాలి. నియోజకవర్గం గురించి తెలియని వాళ్ల గురించి పట్టించుకోను. కొడుకు కోసం విలువలకి దామోదర్ రెడ్డి తిలోదకాలు ఇచ్చారు.



ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటీ హబ్, పరిశ్రమల స్థాపన లక్ష్యం నీళ్ల, జిల్లా, మెడికల్ కాలేజ్, పాలమూరు, మార్కండేయ ఎత్తిపోతల చేపట్టాను. గ్రామాల వారీగా ఎజెండా రూపొందిస్తాను. పుల్జాల-వెంకటాపూర్, తాళ్లపల్లి-కార్వంగ బ్రిడ్జ్, కార్వంగ-నందిపేట రోడ్డు చేశాను. చేసిన అభివృద్ధి, చేసే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాను. కార్యక్రమంలో జక్కా రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మంగివిజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పెద్దకొత్తపల్లి : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలకు ఆకర్షితులై, కేసీఆర్ నియంత పాలనకు విసుగుచెంది కాంగ్రెస్‌లోకి వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుతు న్నారని కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని జొన్నల బొగు డ, చిన్న కొత్తపల్లి, యాపట్ల, నారాయణ పల్లి, వెన్నచర్ల, మరికల్ గ్రామానికి చెందిన ఎంపి.కాజా, నిరంజన్ (హబీబ్), రఫీ, డాక్టర్ నిరంజన్ అదే విధంగా జొన్నల బొగుడ గ్రామానికి చెందిన దేవేందర్, చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ మురళీధర్ తదితరులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరిని కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, కొల్లా పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వెన్నచర్ల ఎంపిటిసి రవికు మార్, ఉచ్చపోతు



శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : మండలంలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామస్తులు బుధవారం కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామస్తులకు కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్, లింగారెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అలీ ఉన్నారు.

ఉప్పునుంతల : మండలంలోని కొరటికల్ గ్రామంలో



ప్రజలు అందరూ ఏకమై బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్‌లోకి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ డిప్యూటీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సి.వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి, జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, ఎంపిటిసి రఘుపతి రెడ్డి, బీసీ సెల్ తిరుపతయ్య మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి మహేష్, రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, రమేష్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు ప్రహలదు, జనార్దన్, భూత్ అధ్యక్షులు కుర్మయ్య, పరమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కూచుకుల్ల పరామర్శ



బిజినేపల్లి : మండలంలోని కారుకొండ గ్రామంలో మిద్దె బాలస్వామి అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మె ల్సీ కూచుకున్న దామోదర్‌రెడ్డి వారి పార్థివదేహానికి పూలమా ల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేష్, నాగమ్మ, గ్రామ సర్పంచి మిద్దె శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు నిరంజన్‌రావు, ఉపసర్పంచి తిరుపతి రెడ్డి, కొండలరావు, మైనార్టీ నాయకులు ఖలీల్, వెంకట్రావు పాల్గొన్నారు.

బూత్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా గుజ్జుల పెద్ద స్వామి, ఉపాధ్యక్షునిగా కందుకూరి భాస్కర్, సలహాదారునిగా బలగం సంజీవ్, బూత్ కమిటీ మెంబర్గా పోతుగంటి శివ, కార్యదర్శిగా జక్కుల లాలు, వీరపాక రాజు ఉన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ పాల్గొన్నారు. మాజీ టిడిపి సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఎన్నుకున్నారు.

'బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి'

నవతెలంగాన-ఊరుకొండ

బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి బహు జలంతా ఏకం కావాలని.. పార్టీ పటిష్టం కావాలంటే ప్రతి ఒక్క రు స్వచ్ఛందంగా ముందుకు రావాలని బీఎస్పీ మండల అధ్యక్షులు చరణ్ తేజ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేద్దామన్నారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు చరణ్ తేజ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సీనియర్ నాయకులు దుబ్బ రమేష్, లండన్ నాగేష్, శివ, సురేష్, రవితేజ, శ్రీశైలం, అంజి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం..

కోడేరు : మండల పరిధిలోని తీగల పల్లి గ్రామానికి చెందిన తెలుగు కాళ్ళ కుర్మయ్య గుండె పోటుతో మంగళవారం మృతి చెందాడు. కుర్మయ్య దహన సావస్కారాలకు హాజరైన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, విండో డైరెక్టర్ మల్లేపల్లి జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్ :
తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర సాధన అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున జిల్లా సరిహద్దుల చెక్ పోస్ట్ ల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో భద్రత పెంచడం జరిగిందని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, చెక్‌పోస్ట్‌ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లా సరిహద్దులో ఏడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నారాయణపేట లో జలాల్ పూర్ చెక్ పోస్ట్, ఎక్లస్ పూర్ చెక్ పోస్ట్, దామరగిద్దలో కాన్ కుర్తి చెక్ పోస్ట్, ఉట్కూర్ లో సమస్తాపూర్ చెక్ పోస్ట్, కృష్ణ పోలీసు స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, చేగుంట చెక్ పోస్ట్, మాగనూరులో ఉజ్జెల్లి చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్ జిల్లా సరిహద్దుల్లో మరికల్, లాల్ కోట చెక్ పోస్ట్, కోస్గిలో సంపల్లి మొదలగు చెక్ పోస్టుల వద్ద కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు జిల్లా పోలీస్‌లతో పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం తదితర విలువైన వస్తువులు రవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల నెంబర్లను రిజిష్టర్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.



హామీలకే పరిమితమైన అచ్చంపేట అభివృద్ధి

- నేడు అచ్చంపేట బహిరంగ సభకు ప్రజలు పాల్గొనకుండా నిరసన తెలపాలి
- ఎమ్మెల్యే తీరును ఎండగట్టాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్

నవతెలంగాణ - బల్మూరు
అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి గానీ.. ఇచ్చిన హామీలను ఈ ప్రాంత ప్రజల.. రైతుల అభివృద్ధిని సీఎం కేసీఆర్ హామీలతోనే సరి పెడుతున్నారని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్ అన్నారు. బుధవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ.. సీఎం తన సొంత నియోజకవర్గంతో పాటు తన కుటుంబ సభ్యుల నియోజకవర్గాలు ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా హామీలు ఇచ్చి విస్మరించారన్నారు. గత 2014 -18 ఎన్నికల్లో సైతం అచ్చంపేట ప్రాంతానికి అభివృద్ధి పరంగా ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ నెరవేర లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే రెండుసార్లు గెలిచి అచ్చంపేట నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఎమ్మెల్యే ప్రచారం కొండంత అని అభివృద్ధి మాత్రం గోరంత అన్న చందంగా అచ్చంపేట పరిస్థితి ఉన్నదన్నారు. ఈ నెల 26న ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని అడిగేందుకు అచ్చంపేటకు బహిరంగ సభలో పాల్గొనేందుకు వస్తున్న సీఎం కేసీఆర్ ఈ ప్రాంతానికి అభివృద్ధి ఏం చేశారో చెప్పాలన్నారు. బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు పాల్గొనకుండా నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అచ్చంపేట రైతంగానికి 1,50,000 ఎకరాలకు సాగునీరందిస్తామని గత ఎన్నికల సమయంలో సీఎం స్వయంగా హామీలు ఇచ్చారని, అది ఏమైందని ప్రశ్నించారు. అచ్చంపేటను మరో సిద్ధిపేట చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఎనిమిదేళ్లు గడుస్తున్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన సొంత అభివృద్ధి చూసుకుంటున్నాడని, ప్రజల అభివృద్ధిని మరిచాడని ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల పట్ల తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి, ఆగ్రహావేశాలకు పాల్పడిన ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ బహిరంగ సభలో పాల్గొనకుండ ప్రజలు తీవ్ర నిరసన తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సీఎం బహిరంగ సభలో ప్రజలు పాల్గొన్నప్పటికీ ఈ ప్రాంత ఎమ్మెల్యే తీరు పట్ల నిరసన తెలుపుతూ లకార్డులతో ప్రదర్శన, నిరసన తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి లేని అచ్చంపేట నియోజకవర్గంలో సీఎం సభ ఎందుకని ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారంటూ బీసీ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు, వివిధ కుల సంఘాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు తాము సిద్ధమవుతున్నామన్నారు.



హామీలను నిలబెట్టుకోవాలి

- చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పాలి
- రూ. 100 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- మాజీ డీఎఫ్సీఎస్ అధ్యక్షులు పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్

అచ్చంపేట రూరల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 2018లో అచ్చంపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మత్స్యకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మాజీ డీఎఫ్‌సీఎస్ అధ్యక్షులు పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్ బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 అక్టోబర్‌లో అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మత్స్యకారులకు కృష్ణా జలాలలో మరుబోట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, నేటికీ ఆ హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు చేప పిల్లలను సరఫరా చేస్తున్నారని, దీనివల్ల ఎన్నో వ్యయ ప్రయాసలు, రవాణాచార్యులతో కలిసి ఆర్థికంగా భారమైతుందన్నారు. కృష్ణా జలాలలో తెలంగాణ రాష్ట్రానికి కూడా సమవాటా ఉండగా ఆంధ్ర పాలకుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని కృష్ణ లిఫ్ట్ రిజర్వు పరిధిలోని గుడిపల్లి లేదా ఎగువ డిండి ప్రాజెక్టులో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం రిజర్వాయర్లను నిర్మించినట్లయితే ప్రత్యక్షంగా 200మందికి పరోక్షకంగా వేలాదిమంది ఫిషరీస్ సొసైటీ సభ్యులకు ఉపాధి లభించడంతోపాటు దళారుల బెడద, రవాణా చార్జీలు తగ్గుతాయన్నారు. 7లక్షల 74వేల ఓట్లు ఉన్న ముదిరాజ్ కుటుంబాలకు 100కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలను ఆక్రమణల నుంచి విడిపించి వాటి నీటి సామర్థ్యాన్ని పెంచాలని ఆయన కోరారు.



ఆర్థికసాయం అందజేత

కోడేరు : మండలకేంద్రానికి చెందిన యాపచెట్టు బాలస్వామి మంగళ వారం అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారులకు రూ.55వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయించి ఆర్థికంగా భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మహేశ్వర్ రెడ్డి, మిద్దె రామకృష్ణ, ఆదిరాజు, వెంకటస్వామి, బాబు, మహేష్‌లు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ సంబురాలు

పెద్దకొత్తపల్లి : మండలంలోని గంట్రావుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను గ్రామస్తులు జరుపుకున్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో గ్రామంలో బతుకమ్మ పోటీలు నిర్వహించినట్లు బీఆర్ఎస్ నాయకులు గుంటి శేఖర్, చీర్ల కృష్ణయ్యలు తెలిపారు. పోటీలో మొదటి బహుమతి నీలమ్మ, రెండో బహుమతి కృష్ణవేణి, మూడవ బహుమతి ప్రణీత గెలుచుకున్నారు. వీరితోపాటు పోటీలో పాల్గొన్న వారికీ పార్టిసిపేషన్ ప్రైస్ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి .. మూడు నెలల శిశువు మృతి

అచ్చంపేట : వైద్యం వికటించి మూడు నెలల శిశువు మృతి చెందిన ఘటన అచ్చంపేట మండలంలోని బొమ్మనపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ని బొమ్మల పల్లి గ్రామానికి చెందిన నాగమ్మ, ఈదయ్య దంపతుల మూడు నెలల శిశువుకు వాంతులు వస్తుండడంతో పట్టణంలోని చరిత సాయి చిన్న పిల్లల ప్రవేట్ ఆస్పత్రికి తరలి ంచారు. ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యంతోనే శిశువు చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆర్ఎంపీ డాక్టర్ వచ్చిరాని వైద్యం చేయడంతోనే శిశుమృతి చెందినట్లు కన్నీరు మున్నీరయ్యారు. డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





ఎస్పీని కలిసిన సీపీఐ(ఎం) బృందం

నవ తెలంగాణ - నారాయణపేటటౌన్
నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్త నూరు ఇథనాల్ పరిశ్రమ వద్ద వ్యర్థ పదార్థాల ట్యాంకర్ విషయంలో జరిగిన ఘటనలో భాగంగా గ్రామాల్లో శాంతి నెలకొల్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి, జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్ ఎస్పీ యోగాష్ గౌతమ్‌ను బుధవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డిమాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థ పదార్థాల తో పర్యావరణం దెబ్బతిని, నీరు కలుషితమవుతున్నాయని , ఆ నీటిని చేపలు, పశువులు, పక్షులు తాగి చనిపోతున్నయని, మనుషులు ఆ నీటి ప్రభావంతో రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లో వ్యర్థ పదార్థాలు తీసుకుపోయే ట్యాంకర్‌ను రోడ్డు ప్రక్కన ఆపి రైతులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు అక్కడికి చేరుకొని రైతులు, గ్రామ ప్రజలపై పోలీసులు లాఠీచార్జి చేశారని, దీంతో రైతులు తిరగబడడంతో పరిస్థితులు చేయిదాటిన దురదృష్ట ఘటన చోటుచేసుకుందని అన్నారు. ఈ ఘటనలో పోలీసులు, రైతులు గాయాల బారినపడ్డారని పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసులు చిత్తనూర్, ఏక్లాస్ పూర్, జిన్నారం గ్రామాలలో అమాయక రైతులపై కేసుకు సంబంధం లేనటువంటి రైతులను కూడా పట్టుకొచ్చి చిత్ర హింసలు పెడుతున్నారన్నారు. అర్ధ రాత్రి పూట ఇళ్లపై దాడులు చేస్తూ భయానక పరిస్టితులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలపై దాడులు ఆపి గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేటట్లు చూడాలని ఎస్పీని కోరారు. అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరపరచాలని కోరారు.

రూ.15 లక్షల నగదు పట్టివేత

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

జోగులాంబ గద్వాల :
ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో జిల్లాలో గ్రీవెన్స్ కమిటీకి 5 కేసులు నమోదయ్యాయని, వాటి విలువ రూ.15, 04, 930లని అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందం, పోలీసులు పటిష్ట నిఘా నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టుబడిన నగదు విలువ రూ.15, 04,930లు ఉంటుందని పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించిన బాధితులు తగు ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించారని అదనపు కలెక్టర్ తెలిపారు. సీజ్ చేసిన నగదులో వైన్‌షాపు లావాదేవీలు, బైకు సేల్, పామా యిల్ కంపెనీకి చెందిన నగదుగా గుర్తించారన్నారు. నగదుకు సంబంధించిన లావాదేవీలు, తదితర అవసరాల నిమిత్తం ప్రజలు నగదు తీసుకెళ్లే క్రమంలో పట్టుబడినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు. వీటిని తీసుకోవడానికి అప్పీలుకు వచ్చిన బాధితుల రశీదులను పరిశీలించిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులు, ఎఫ్ ఎస్ బృందం, పోలీసుల రికార్డులను నమోదు చేసిన అనంతరం నగదును సంబంధిత బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.



బ్యాంకర్లు సహకరించాలి : ఎస్పీ

జోగులాంబ గద్వాల : ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని ఎస్పీ రితిరాజ్ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఎస్పీ జిల్లా లోని వివిధ బ్యాంకర్లతో సమావేశమై ఎన్నికల సందర్భంగా బ్యాంకర్ల అను సరించాల్సిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మల్టీ ట్రాన్సాక్షన్స్ చేసే వారిని, వరుసగా భారీ మొత్తం లో నగదు బదిలీ చేసే అనుమానితులను గుర్తించి పోలీస్ వారికి సమచారం అందించాలని అన్నారు. ఎప్పటి నుండో ఇన్ ఆక్టివ్ గా ఉండి ఈ మద్యనే ఆక్టివ్ అయిన అకౌంట్స్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ఐటీ , బ్యాంక్ హెడ్ ఆఫీస్ ల నుంచి ఎవరికైన (కస్టమర్ లకు) అలర్ట్స్ వస్తే అట్టి వారిపై పోలీస్ వారికి రిపోర్ట్ పంపాలని ఎస్పీ సూచించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

